RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి **ఆంధ్రప్రగతి**

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006 9494220260



సంపుటి - 02 సంచిక - 28 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం 29 అక్టోబర్ 2024


# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

**స్పెయిన్ ప్రధానితో రోడ్ షో**

**లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ**



గత కొన్ని సంవత్సరాలుగా భారత్ స్వావలంబన కోసం శ్రమిస్తోంది. ముఖ్యంగా, రక్షణ రంగంలో ఇతర దేశాలపై ఆధారపడడాన్ని గణనీయంగా తగ్గించాలన్న కృషితో, ఆయుధాలు, రక్షణ రంగ పరికరాలను దేశీయంగా తయారుచేయడంపై దృష్టి సారించింది. ఈ క్రమంలో దేశ రక్షణ రంగ ఉత్పాదన పరిశ్రమలో నేడు కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్ లోని వడోదరలో మిలిటరీ రవాణా విమానాల ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభమైంది. స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ తో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ ఈ పరిశ్రమను ప్రారంభించారు. ఈ మిలిటరీ కార్గో విమానాల పరిశ్రమను ఎయిర్ బస్ సంస్థ సహకారంతో టాటా సన్స్ సంస్థ నెలకొల్పింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, రతన్ టాటా ఉంటే ఈ కార్యక్రమం చూసి ఎంతో సంతోషించేవారని, ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమంతో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ద వరల్డ్ కార్యాచరణ మరింత దృఢతరం అవుతుందని పేర్కొన్నారు. ఇక్కడ తయారైన సైనిక రవాణా విమానాలను విదేశాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో పౌర విమానాలను కూడా భారత్ లోనే తయారుచేస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ లో రక్షణ రంగ తయారీ వ్యవస్థ సరికొత్త శిఖరాలకు చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, భారత్-స్పెయిన్ భాగస్వామ్యం సరికొత్త దిశగా ముందుకు వెళుతోందని మోదీ అన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని వెల్లడించారు.

# రహస్య జీఓలన్నీ జీఓఐఆర్ వెబ్‌సైట్‌లో

**వైసీపీ హయాంలోని రహస్య జీఓలపై ప్రభుత్వం కీలక నిర్ణయం**

**రహస్యంగా ఉంచిన జీఓలన్నింటినీ జీఓఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయించాలని నిర్ణయం**

**2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకూ రహస్యంగా ఉంచిన జీఓల అప్‌లోడ్**

**ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ ఉత్తర్వులు**

అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 28:
వైసీపీ హయాంలోని రహస్య జీఓలపై తాజాగా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రహస్యంగా ఉంచిన జీఓలన్నింటినీ జీఓఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయించాలని నిర్ణయించింది. 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకూ రహస్యంగా ఉంచిన జీఓలను ఆ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.
ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గోప్యంగా ఉంచిన జీఓలన్నింటినీ ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం జీఓఐర్ వెబ్‌సైట్‌ను పునరుద్ధరించడంతో పాటు పాత జీఓలు అన్నిటినీ అందులో అప్‌లోడ్ చేయాల్సిందిగా ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ అధికారులను ఆదేశించారు.
వెబ్‌సైట్ ప్రారంభమైన 2008 నుంచి ఇప్పటివరకూ అన్ని జీఓలు అందుబాటులో ఉన్నప్పటికీ, కేవలం వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకు ఉన్న జీఓలు మాత్రమే అందుబాటులో లేవని సాధారణ పరిపాలన శాఖ వెల్లడించింది.
మూడేళ్ల కాలానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజలకు అందుబాటులో లేకపోతే సమాచార లోపం ఏర్పడుతుందని సురేశ్ కుమార్ తెలిపారు. అధికారిక నిర్ణయాలు జీఓల రూపంలో ప్రజలకు స్పష్టతనిస్తాయని పేర్కొన్నారు.

# ఈవీకి ఏపీ అనుకూలం


**ఈవీ రంగానికి అనంతపురం వ్యూహాత్మక ప్రదేశం.**

**పెట్టుబడులు పెట్టండి: ఏపీ మంత్రి లోకేశ్**

**టెస్లా కేంద్ర కార్యాలయంలో సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో మంత్రి లోకేశ్ భేటీ**

**స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని టెస్లాకు మంత్రి పిలుపు**

**పరిశ్రమలకు అనుకూలమైన సులభతరమైన విధానాలు ఏపీలో అమలు చేస్తున్నామన్న లోకేశ్**



ఆస్టిన్ /అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 28:
ఆస్టిన్ లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. అంతర్జాతీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో జగజ్జేతగా ఉన్న టెస్లా ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలపై టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎఫ్ఓ వైభవ్ తనేజా మాట్లాడుతూ... ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్, బ్యాటరీ స్టోరేజిలో తమ సంస్థ గ్లోబల్ లీడర్ గా ఉందని తెలిపారు. ఇంటి నుండి గ్రిడ్ వరకు బ్యాటరీ పవర్ స్టోరేజి పరికరాలు, సోలార్ ప్యానల్స్, సోలార్ షింగిల్స్, డ్రైవింగ్ ఇన్నొవేషన్, మోడల్ -3, పవర్ వాల్ వంటి ఉత్పత్తుల ద్వారా ఇంధనరంగంలో స్థిరమైన వృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు. గతేడాది 18.8 శాతం వృద్ధి సాధించి 832 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ తో 97 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంతో 2029 నాటికి ఏపీలో 72 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. తమ లక్ష్యసాధనకు టెస్లా వంటి అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల సహాయ, సహకారాలు అవసరమని అన్నారు.

# ఆడబిడ్డ కన్నీరు ఆ ఇంటికి అరిష్టం

**వైఎస్ కుటుంబం ఆస్తుల కోసం తగదాలు పడటం బాధాకరం: మాజీ మంత్రి బాలినేని**

**జగన్, షర్మిల మధ్య ఆస్తుల వివాదంపై స్పందించిన బాలినేని**

**సమస్య పరిష్కారం కోసం వైఎస్ విజయమ్మ ముందుకు రావాలని సూచన**



అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 28:
మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి, ఆయన సోదరి, ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల మధ్య ఆస్తుల వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తాజాగా స్పందించారు. వైఎస్ కుటుంబం ఆస్తుల కోసం తగదాలు పడటం బాధాకరమని అన్నారు. ఆడబిడ్డ కన్నీరు ఆ ఇంటికి అరిష్టమని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం వైఎస్ విజయమ్మ ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వేరే వాళ్లు దీనిలో జోక్యం చేసుకోవద్దని బాలినేని కోరారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. తాను ఏ పార్టీలో ఉన్నా వైఎస్ కుటుంబం బాగుండాలని కోరుకుంటానని చెప్పారు. ఆస్తులు సంపాదించుకుని పార్టీ మారినట్టు తనపై కొందరు వైసీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని బాలినేని మండిపడ్డారు. వైసీపీలో ఉన్నప్పుడు తన ఆస్తులు పోగొట్టుకున్నాను తప్పితే, సంపాదించుకోలేదని తన కుమారుడి సాక్షిగా చెప్పారు. తన తండ్రి, కోడలి ఆస్తి అమ్మి తాను చేసిన అప్పులను తీర్చినట్టు తెలిపారు. ఈ విషయం జగన్‌కు కూడా తెలుసని పేర్కొన్నారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసినప్పుడు ఎన్నికలకు ముందే పార్టీలోకి తీసుకుందామనుకున్నట్టు చెప్పారని గుర్తు చేశారు. కానీ జగన్‌కు బంధువు కావడంతో అడగలేకపోయానని పవన్ తనతో చెప్పినట్లు బాలినేని తెలిపారు. ఆయన హుందాగా మాట్లాడటం తనకు నచ్చిందన్నారు. ఇక మంత్రి పదవి వదులుకుని జగన్ వెంట నడిస్తే.. ఆ పార్టీలో తనకు ఏం జరిగిందో ప్రజలకు తెలుసునని బాలినేని పేర్కొన్నారు.

# ఏపీఎండీసీ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

**గత ప్రభుత్వంలో అక్రమాలు జరిగాయని భావిస్తున్న సర్కారు**

**ఇప్పటికే గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి అరెస్ట్**

**వెంకటరెడ్డి నుంచి సేకరించిన సమాచారంతో నేడు తనిఖీలు**





**అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 28:**
గత ప్రభుత్వ హయాంలో అనేక శాఖల్లో అక్రమాలు జరిగాయని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం... ఈ మేరకు విచారణ ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ఏసీబీ నేడు ఏపీఎండీసీ కార్యాలయంలో తనిఖీలు చేపట్టింది. గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి కేసులో ఏసీబీ ఈ తనిఖీలు నిర్వహించింది. వెంకటరెడ్డి ఇప్పటికే ఇసుక టెండర్ల వ్యవహారంలో అరెస్ట్ అయ్యారు. ఆయన ప్రస్తుతం విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇటీవల ఏసీబీ అధికారులు వెంకటరెడ్డిని కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఆయన ఇచ్చిన సమాచారంతోనే నేడు ఏసీబీ అధికారులు ఏపీఎండీసీ కార్యాలయంలో సోదాలు చేపట్టారు.



# బాధ్యతలు స్వీకరించిన కొత్త న్యాయమూర్తులు

**ప్రమాణం చేయించిన ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్**

అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 28:
ఎపి హైకోర్టుకి కొత్తగా ముగ్గురు న్యాయమూర్తులు నియమితులయ్యారు.. ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా మహేశ్వరరావు కుంచం, చంద్రధనశేఖర్, గుణరంజన్ నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు.. నేడు వారితో సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు.. ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు,ఇతర అధికారులు హాజరయ్యారు..




# వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 28:
వన్యప్రాణులను వేటాడడం.. చంపడం.. అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అడవులు, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు మనది వసుధైక కుటుంబమని.. భూమ్మీద మనతో పాటు మనుగడ సాధిస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదుల పట్ల కరుణ చూపాలని పవన్ కల్యాణ్ అన్నారు.


మిగతా 2లో

# ఏపీలో పెట్టుబడులకు సంపూర్ణ అవకాశాలు

**-ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అనుకూలతలు.-టెస్లా సిఎఫ్ఓ కు వివరించిన నారా లోకేష్.**

**ఆస్టిన్ లో లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్.**

ఆంధ్ర ప్రగతి ఆస్టిన్ (యూఎస్ఏ)అక్టోబర్ 28:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఏపీ లో పెట్టుబడులకు సంపూర్ణ అవకాశాలు ఉన్నాయని అమెరికాలోని ఆస్టిన్ టెస్లా సిఎఫ్ఓ వైభవ్ తనేజాకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వివరించారు.సోమవారం టెస్లా కేంద్ర కార్యాలయ సందర్శన కోసం ఆస్టిన్ కు నారా లోకేష్ చేరారు. ఆస్టిన్ ఎయిర్‌పోర్టులో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసినట్లు నంద్యాల కు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్ తెలిపారు.అనంతరం ఎయిర్ పోర్ట్ నుండి నారా లోకేష్ బయలుదేరి ఆస్టిన్ లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు.అంతర్జాతీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలు, అనుకూలతలను టెస్లా సిఎఫ్ఓ వైభవ్ తనేజాకు నారా లోకేష్ వివరించారు.విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వాన 2029 నాటికి ఏపిలో 72 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,తమ లక్ష్యసాధనకు టెస్లా వంటి అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల



సహాయ,సహకారాలు కోరుకుంటున్నామని లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా లో టెస్లా ఈవి తయారీ, బ్యాటరీ ఉత్పత్తుల యూనిట్ల ఏర్పాటుకు అనుకూల ప్రదేశంగా ఉంటుందని టెస్లా సిఎఫ్ఓ వైభవ్ తనేజాకు వివరించారు. అనంతరం నారా లోకేష్ ఆస్టిన్ నుంచి బయలుదేరి డాలస్ చేరుకున్నారు. పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ డల్లాస్ లో భేటీ అయ్యారు. పెరోట్ జూనియర్ రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, డాటా సెంటర్, ఎనర్జీ రంగాల్లో విభిన్న పోర్ట్‌ఫోలియోలను పర్యవేక్షిస్తున్నారు. "ఇన్నోవేటివ్ రియల్ ఎస్టేట్ %ః% పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుల్లో మీ వినూత్న విధానాలు మా రాష్ట్ర ఆర్థిక వృద్ధి, స్థిరత్వానికి తోడ్పడతాయి. మీ దార్శనిక ప్రాజెక్టులైన అలయన్స్‌టెక్సాస్ వంటివి ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల వృద్ధి వ్యూహంతో బాగా సరిపోతాయి. అలయన్స్ టెక్సాస్ తరహాలో పారిశ్రామిక, లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేయడానికి ఎపిలోని తీరప్రాంతంలో అనువైన వాతావరణం నెలకొని ఉంది. ఎపిలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించండి. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లు, పెద్ద పట్టణాల అభివృద్ధిలో సహకారం అందించండి." అని రాస్ పెరోట్‌ను మంత్రి నారా లోకేష్ కోరారు.పెరోట్ గ్రూప్ 27,000 ఎకరాల మాస్టర్-ప్లాన్డ్ కమ్యూనిటీ అలయన్స్ టెక్సాస్‌ను అభివృద్ధి చేసి గుర్తింపు పొందిన సంస్థగా ప్రఖ్యాతిగాంచింది. అలయన్స్ టెక్సాస్ తరహాలో పారిశ్రామిక, లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేయడానికి ఎపిలోని తీరప్రాంతంలో అనువైన వాతావరణం నెలకొని ఉందని, ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని నారాలోకేష్ కోరారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లు, పెద్ద పట్టణాల అభివృద్ధిలో సహకారం అందించాలని ఏపీ అభివృద్ధి విజన్ పై పెరోట్ గ్రూప్ కు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ వివరించారు. అమెరికా పర్యటనలో ఉన్న నారా లోకేష్ ను నంద్యాలకు చెందిన ఎన్నారై లు లీలా రమేష్, హిమేష్ సాయి లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి..

**-ఏపీ సేవా సర్వీసులను క్లియర్ చేయండి. -పిజిఆర్ఎస్ కు 198 విజ్ఞప్తులు.**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వీకరించిన ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై సియంఓ కార్యాలయం నుండి నిరంతరం తనిఖీ చేస్తున్నారని ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే స్పందించి సమస్యలకు పరిష్కార మార్గం చూపాలన్నారు. ఇంకా 30 ఫిర్యాదులు చూడకపోవడం, బియాండ్ ఎస్ఎల్ఏ లో 29 దరఖాస్తులు, రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 205 పెండింగ్ లో ఉన్నాయన్నారు. 72 గంటలకు మించి ఒక్క గ్రీవెన్స్ కూడ పెండింగులో ఉండకూడదని గతంలో ఆదేశాలు ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా





ఉన్నాయని సంబంధిత తాసిల్దారులతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు గైకొనాలన్నారు. ఫిర్యాదుదారులకు తెలుగులో అర్థం అయ్యే రీతిలో అర్థవంతంగా వ్రాసి ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించిన దరఖాస్తులు కూడ అధిక సంఖ్యలో పెండింగ్లో ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు
1) బెతంచేర్ల మండలం జెండపేట గ్రామ వాస్తవ్యురాలు షేక్ ఉసేన్ బి తనకు 90% వికలాంగత్వము ఉండడంతో పెన్షన్ 6,000/- పొందుచున్నానని... తనకు పెన్షన్ సరిపోవడం లేదని రూ. 15,000/- పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
2)పాములపాడు మండలం లింగాల గ్రామానికి చెందిన నాగేశ్వరరావు తనకు గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 148లో 3.08 ఎకరాల భూమి ఉన్నదనీ ఆ భూమిని ఇంతవరకు ఆన్లైన్ చేయలేదని ఆన్లైన్ చేయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
3) ప్యాపిలి మండలం అలే బాద్ తాండా గ్రామ కాపురస్తురాలు అన్నపూర్ణా భాయి తన భర్త 2021 సంవత్సరంలో ప్రమాదవశాత్తు మరణించాడని...తనకు ఒక కుమారుడు ఉన్నాడని, తాను పేదరికంతో బాధపడుతున్నానని తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 198 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత ఉందా

**విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేసింది నీవు కాదా**
**విద్యుత్ చార్జీల పెంపునకు డిస్కంలు ఆనాడే అనుమతి కోరలేదా**
**జగన్ తీరుపై ఘ్నాటు విమర్శలు చేసిన మంత్రి గొట్టిపాటి**

అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 28:
విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత నీకు ఉందా అంటూ ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిలదీశారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని నీకు అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది నువ్వు కాదా అని జగన్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. డిస్కంలు విద్యుత్ చార్జీల పెంపునకు



ఈఆర్సీ అనుమతి కోరింది జగన్ హయాంలోనే అని అన్నారు. తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల రక్తం తాగిన జగన్ మోహన్ రెడ్డా, చంద్రబాబు నాయుడు పాలనను విమర్శించేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేసిన తప్పిదాలతోనే అనవసరంగా హిందూజా పవర్ కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న దీపావళి కానుక కరెంటు బిల్లులు పెంచడమేనా అని వైఎస్ జగన్ ప్రశ్నించడంపై తీవ్రంగా మండిపడ్డారు. నీ అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా అని నిలదీశారు. విద్యుత్ హెచ్చుతగ్గులతో ఏపీ జెన్‌కోను నాశనం చేసింది నువ్వు కాదా .. పీపీఏలను రద్దు చేసి, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు తీసింది నువ్వు కాదా అని మండిపడ్డారు. 2022-23, 23-24 ఇంధన సర్దుబాటు చార్జీలను ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది నువ్వు కాదా అని జగన్‌ను గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. జగన్ హయాంలో ప్రతి వ్యవస్థ నాశనమైందని గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పోలవరం పూర్తి చేస్తానని, మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. తప్పులు అన్నీ వైసీపీ ప్రభుత్వంలో చేసి.. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం ఏంటని మండిపడ్డారు. పీపీఏలను రద్దు చేయడం, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర ప్రభుత్వం, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు పోవడానికి మీరు కారణం కాదా జగన్.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి..!

**-కేంద్రాన్ని కోరిన ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా.**




ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ అక్టోబర్ 28:
న్యూఢిల్లీ దేశంలో జర్నలిస్టుల భద్రత రక్షణ కోసం ఒక చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కోరింది. దేశంలో మీడియా సిబ్బంది అరెస్టులు తప్పుడు నిర్బంధాలు బెదిరింపులపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు గుర్బీర్‌సింగ్ రూపొందించిన నివేదికను పీసీఐ ఆమోదించింది. అయితే కౌన్సిల్ చైర్‌పర్సన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజన్ ప్రకాశ్ దేశారు నుంచి ఈ విషయంలో భిన్నాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ నివేదికకు సమర్థన లభించటం గమనార్హం. ఈ నివేదిక కేంద్రానికి ప్రధానంగా మూడు ప్రతిపాదనలను చేసింది.అందులో మొదటిది.. దేశంలో జర్నలిస్టుల రక్షణ భద్రత కోసం జాతీయ చట్టాన్ని ప్రకటించటం. అలాగే, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్ట్‌కు మరిన్ని అధికారాలు కలిగించాలనీ, ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాతో వ్యవహరించే విధానంపై పోలీసులకు అవగాహన కల్పించటం చట్టాన్ని అమలు పరిచే సంస్థల ప్రవర్తన నిబంధనలను క్రోడీకరించాలని నివేదిక పేర్కొన్నది.

# ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఆమ్రపాలి..!



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 28 :
తెలంగాణ నుంచి ఇటీవల ఏపీ క్యాడర్‌కు వచ్చిన ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీసీఎండీగా ప్రభుత్వం నియమించింది. ఏపీ టూరిజం అథారిటీ సీఈఓగాను పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ చేసి.. సాధారణ పరిపాలనశాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు.
ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్మికశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమించారు. కార్మికశాఖ అదనపు బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవ్ చేశారు. ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించారు. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

# క్రీడాకారులను అభినందించిన మంత్రి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:
నంద్యాల పద్మావతి నగర్ లో ఉన్న ఇండోర్ స్టేడియంలో జరిగిన 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫినిషింగ్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించిన కర్నూలు జిల్లా క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అభినందించడం జరిగింది. అనంతరం జమ్మూ కాశ్మీర్ లో జరిగే జాతీయస్థాయి క్రీడలలో ఈ క్రీడాకారులు పాల్గొనబోతున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ది

# అక్రమ మద్యం ప్యాకెట్ లు అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్..!

**-నంద్యాల వన్ టౌన్ సిఐ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ అక్టోబర్ 28:
రాబడిన సమాచారం మేరకు నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా కర్ణాటకకు చెందిన మద్యం శ్రీనాథ్ గౌడ్ అనే వ్యక్తి అమ్ముతుండగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తమ సిబ్బంది సహాయంతో అరెస్టు చేసి అతని వద్ద నుండి కర్ణాటకకు చెందిన 31 టెట్రా మద్యం ప్యాకెట్స్ లను మరియు ఒక స్పెండర్ ప్లస్ మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగింది.

# వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

**(మొదటి పేజి తరువాయి)** వన్యప్రాణుల సంరక్షణ కోసం సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అటవీశాఖ యాంటీ పోచింగ్ సెల్ రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. వన్యప్రాణుల వేట లేదా అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే యాంటీ-పోచింగ్ సెల్‌కు తెలియజేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 18004255909 ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ%ొ% "వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్యప్రాణులను వేటాడడం, చంపడం, అక్రమ రవాణా చేయడం నిషిద్ధం, ఎవరైనా వన్యప్రాణులను వేటాడి, అటవీ సంపదను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా అటవీశాఖ అధికారులు విధులకు కట్టుబడి ఉందని తెలిపారు. ఇటీవల చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో చిరుతపులిని చంపిన నిందితులను అటవీశాఖ అధికారులు మూడు రోజుల్లో పట్టుకుని రిమాండ్‌కు తరలించామని.. పల్నాడు జిల్లాలో అరుదైన జంతువును చంపిన నిందితులను రోజుల వ్యవధిలోఅదుపులోకి తీసుకున్నారని పవన్ అన్నారు.%వన్యప్రాణులను ఎవరైనా వేటాడినా, చంపినా, అక్రమంగా రవాణా చేసినా అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం 18004255909 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. అటవీ సంపదను ఎవరైనా నాశనం చేసినా, అక్రమ మైనింగ్‌కు పాల్పడిన అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని పవన్ కళ్యాణ్ కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వైద్యుల సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతా.!

## -వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘన సన్మానం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 28: వైద్యవృత్తి ఎంతో బాధ్యతగా, జాగ్రత్తగా, వత్తిడితో చేయాల్చి ఉంటుందని, డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్యుల సమస్యలు కూడా తాను ఒక డాక్టర్ గా బాధ్యత తీసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఎంపీ గా తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. నంద్యాల మధుమణి నర్సింగ్ హెూం సమావేశ మందిరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వైద్యులనుద్దేశించి ఎంపీ శబరి మాట్లాడుతూ కోల్ కత్తా నగరంలో డ్యూటీ డాక్టర్ సస్య పై దాడి చేసి అత్యాచారం, హత్య చేయడం చాలా బాధేస్తోందని, దేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. రాత్రి వేళలో డ్యూటీ డాక్టర్ల కు ప్రభుత్వం



రక్షణ కల్పించాలని, రాష్ట్ర వైద్యుల రక్షణ చట్టంలో సవరణలు చేసి ఏడేళ్ల దోసులకు శిక్ష పడేలా చూడాలని, డాక్టర్ల ప్రొటక్షన్ యాక్టు కేంద్రం తీసుకురావాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం విచారణ చేసి ప్రాథమిక ఆధారాలు ఉంటేనే డాక్టర్లపై పోలీసులు కేసు నమోదు చేయాలని ఆమె కోరారు.

నంద్యాల ఐ ఎం ఏ ఆధ్వర్యంలో డాక్టర్ వసుధరాణి నాయకత్వంలో వైద్యులు నల్లమల అరణ్యంలోని




చెంచు గూడెంలకు వెళ్లి ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. నంద్యాల ఐ ఎం ఏ ఆధ్వర్యంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, మాజీ నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్ వసుధరాణి, ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్. సి. మధుసూదన్ రావు, కార్యదర్శి. డాక్టర్ ఫణిత్ కుమార్, సీనియర్ డాక్టర్ గెలివి సహదేవుడు, వైద్యులు విజయభాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వ్యాపారస్తుల ప్రయోజనాలు సానుకూల దృక్పథం తో పరిశీలిస్తాం

## -మంత్రి ఫరూక్

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 28: నంద్యాలలో చిరు వ్యాపారస్తులు, వీధి వ్యాపారస్తుల సమస్యలు సానుకూల దృక్పథంతో పరిశీలించి వారి జీవనోపాధి దెబ్బతినకుండా ప్రయోజనాలు కాపాడుతామని మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాల చిన్న ,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ను కలిసి కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి రక్షణ చట్టం 2014 ( స్ట్రీట్ వెండర్స్



ప్రొటెక్షన్ ఆఫ్ లైవ్లీ హుడ్ %డ% రేగ్యులేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండింగ్ యాక్ట్ 2014) ప్రతిని అందజేసి చిన్న వ్యాపారస్తులు, వీధి వ్యాపారస్తుల ప్రయోజనాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ చట్ట పరిధిలో టౌన్ వెండిగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.మంత్రి ఫరూక్ స్పందిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో చిరు,వీధి వ్యాపారస్తుల జీవనోపాధి దెబ్బతినకుండా వారి ప్రయోజనాలను కాపాడడానికి సానుకూల దృక్పథంతో సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా చిన్న ,వీధి వ్యాపారస్తులు కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా తమ వ్యాపారాలు నిర్వహించుకోవాల్సిన బాధ్యత వారి మీద ఉందన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రికి చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం తరపున డాక్టర్ రవి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# నంద్యాల నుండి జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపికైన యర్రం చరిత

### -14 - 18 జూనియర్ బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి యోగ క్రీడా పోటీలలో విజేత.







ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 28: యోగ క్రీడా పోటీల్లో జాతీయ స్థాయికి ఎన్నికైన యర్రం చరిత. ఆంధ్రప్రదేశ్ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ కాన్సిస్నెస్ ట్రస్ట్ నిర్వహించిన యోగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొని జాతీయస్థాయి పోటీలకు స్థానం సంపాదించిన పట్టణంలోని పిరమిడ్ పాఠశాల విద్యార్థిని.పట్టణంలోనీ యోగ చైతన్య కేంద్రం లో ఏపీ స్టేట్ యోగాసనా ఛాంపియన్ షిప్ 2024 నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యోగా ఆసనాలు మానవునికి ఆరోగ్యము, ఆహ్లాదము చేకూర్చడమే కాకుండా విద్యార్థులకు మెడిసిన్, ఇంజనీరింగ్, తదితర విద్య పోటీ పరీక్షల్లో ఐదు శాతం ప్రత్యేక కోటా ఉంటుందని ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.

# 104 ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

### -104 సేవలను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా పీహెచ్సీల ద్వారా నిర్వహించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28: నంద్యాల జిల్లా సి ఐ టీ యూ కార్యాలయం నందు 104 యూనియన్ మీటింగ్ జరిగినది.ఈ మీటింగ్ కు సి ఐ టీ యూ గౌరవ అధ్యక్షులు ఏ . నాగరాజు పాల్గొన టీవీడం జరిగింది. ఈయన మాట్లాడుతు 104సేవలను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా పి హెచ్ సి ల ద్వారా నిర్వహించాలి, మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి మరియు




ఉద్యోగులకు రావలసిన ఇంక్రిమెంట్లు ఏరియర్స్ రూపంలో చెల్లించాలి. పి యఫ్, ఈ ఎస్ ఐ సక్రమంగా అమలు చేయాలి, 104 పనిచేస్తున్న డి ఈ ఓ లకు వెయిటజ్ మార్కులు కల్పించి ప్రభుత్వ నియామకలలో ప్రాధాన్యత కల్పించాలి. వాహనాలా మరమ్మతుల, డి ఈ ఓ లకు స్టేషనరీ కి సంబంధించి పేమెంట్ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు జగదీశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి మహేష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి.

### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

### -జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28: నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 115 ఫిర్యాదులను స్వీకరించారు



ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఏన్ .యుగంధర్ బాబు పాల్గొన్నారు

# రగ్బీ ఆడుతున్నారంటే యుద్ధానికి సిద్ధమైనట్లే..!

## -నంద్యాల ఎంపీ.డాక్టర్ బైరెడ్డి శబరి -ముగిసిన అస్మిత రగ్బీ మహిళా లీగ్ పోటీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 28: మహిళలు రగ్బీ సాధన చేస్తుంటే యుద్ధానికి సిద్ధమైనట్లేనని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ.. ఇతర ఆటలతో పోలిస్తే ఈ గేమ్ కొంత డిఫరెంట్ గా ఉంటుందని, ఇటువంటి గేమ్ లు సాదన చేయడం మహిళలు తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే ఇలాంటి పోటీలు నంద్యాల నియోజకవర్గంలో జరగడం అందులో ఆర్జీఎం కళాశాలలో జరగటం మరింత సంతోషంగా ఉందన్నారు.అనంతరము మొదటి స్థానం సంపాదించిన గుంటూరు జిల్లా మహిళా జట్టుకు గోల్డ్ మెడల్స్ తో పాటు 50 వేల రూపాయల చెక్కును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేసి అభినందించారు. రెండవ, మూడవ స్థానంలో నెగ్గిన పశ్చిమగోదావరి,




నంద్యాల ఆర్జియం జట్లకు సిల్వర్ మెడల్స్ తో పాటు 30, 20 వేల చెక్కును ఆమె అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్జియం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ అశోక్, ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, నంద్యాల ఇన్చార్జీలు నిమ్మకాయల సుధాకర్, కొండేపోగు చిన్న సుంకన్న, స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేయండి.!

### -పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయండి. -సిసి రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో నిర్మించండి.

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28: రుద్రవరం మండలంలో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చర్యలతో పాటు క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేసి డయేరియాను నియంత్రణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓ, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా పిజిఆర్ఎస్, ఏపీ సేవా సర్వీసులు, నైపుణ్య గణన తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రుద్రవరం మండల కేంద్రంలో డయేరియా పూర్తి నియంత్రణలోకి వచ్చేంతవరకు పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయడంతో పాటు క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరా చేయడంలో ఎందుకు విఫలం అవుతున్నారని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ప్రశ్నించారు. రుద్రవరం మండలంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఖచ్చితమైన సురక్షిత నీరు



అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ పనితీరు మెరుగుపరుచుకోకపోతే చర్యలు తప్పవని ఆదేశించారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, మండలాల్లో రక్షిత త్రాగునీటి వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నైపుణ్య గణన శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం పిజిఆర్ఎస్ హాల్లో ఏర్పాట్లు చేశామని ఇందుకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ, అన్ని మండలాల నుండి ప్రతిభగల ఇద్దరు డిజిటల్ అసిస్టెంట్లు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయిలో ఉన్న సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈనెల 31వ తేదీన ప్రభుత్వ సెలవు దినం అయినందున 30వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసుకొని నవంబర్ 1వ తేదీన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. చేపట్టిన నిర్మాణ పనులను క్వాలిటీ కంట్రోల్ బృందాలతో తనిఖీలు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఈనెల 29వ తేదీన డ్రాఫ్ట్ రోల్ జాబితాను పబ్లిష్ చేయాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు షెడ్యూల్ ప్రకారం స్వీప్ కార్యక్రమాలు చేపట్టి అవగాహన తీసుకురావాలన్నారు. అంతకు ముందు అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా కలెక్టరేట్ ఏఓ రవికుమార్ అవినీతి నిర్మూలలపై అధికారులందరిచే ప్రతిజ్ఞచేయించారు.

# జీవ వైవిధ్యాన్ని పరిరక్షించండి

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 28: జిల్లాలో జీవ వైవిధ్య పరిరక్షణకు స్థానికంగా ఉన్న జీవ వనరులను గుర్తించి ప్రజలకు ప్రయోజనాలు అందించడమే అధర్ ఎఫెక్టివ్ ఏరియా బేస్డ్ కన్జర్వేషన్ మెజర్స్ ప్రధాన ఉద్దేశం అని యుఎన్డిపి ప్రతినిధి రుషి పంత్ వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో యూఎన్డిపి బృందం వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, పరిశ్రమలు, డిఆర్డిఏ, ఇరిగేషన్ శాఖలతో శాఖ అధికారులతో ప్రిలిమినరీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుఎన్డిపి ప్రతినిధి రుషి పంత్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ ప్రాంతాలు, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు ఇతర ప్రభావంతమైన ప్రాంత జీవ వైవిధ్య పరిరక్షణకు స్థానికంగా ఉన్న జీవ వనరులను గుర్తించాలని సంబంధిత అధికారులను సూచించారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల ప్రభావిత ప్రాంతాలలో స్థానికంగా ఉన్న వనరులను గుర్తించి ప్రజలకు స్థిరమైన అభివృద్ధి ప్రయోజనాలను అందించడమే ఓసీమ్స్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమన్నారు. ఇందుకోసం సంబంధిత అధికారులు, జిల్లా యంత్రాంగం సహకారం అందించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ యుఎన్డిపి బృంద సభ్యులకు జిల్లా యంత్రాంగం




తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలు, సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, పరిశ్రమలు, నల్లమల అటవీ ప్రాంతాల్లో ప్రభావవంత వెలుపల పరిధిలో ఉన్న జీవ వనరులను గుర్తించి ప్రజలకు ఏ విధంగా ప్రయోజనాలు చేకూర్చగలమో అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మున్సిపల్ ఆస్తులపై శ్వేత పత్రంవిడుదల చేయాలి

## -మున్సిపల్ ఆస్తులు ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 28
నంద్యాల పట్టణంలో మున్సిపల్ స్థలాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆక్రమణలకు కబ్జాలకు గురైన మున్సిపల్ స్థలాలు వాటిని పరిశీలించి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమార్ గణియా గారికి పట్టణంలో ఆక్రమణలకు కబ్జాలకు గురైన మున్సిపల్ స్థలాలను గుర్తించి వాటి వివరాలు తో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతలయ్య ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గోకారి. భాషా తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప నాయకులు మాట్లాడుతూ..
నంద్యాల పట్టణంలో 115 సంవత్సరాల చరిత్ర కలిగిన మున్సిపాలిటీకి కోట్లాది రూపాయలు విలువైన మున్సిపల్ స్థలాలు ఉన్నవి. ఆ స్థలాలను ఎవరు అధికారం ఉంటే ఆ అధికారంలో ఉన్న నాయకుడు కబ్జాలు చేసుకుని తప్పుడు సర్వే నెంబర్లతో తమ




పేరు మీద రిజిస్టర్లు చేసుకుని అమ్ముకుంటూ ఆ భూములలో అక్రమ కట్టడాలు నిర్మించుకునిబాడుగలకు ఇచ్చుకుంటున్నారు. కావున ఇలాంటి భూములను పరిశీలించి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని. మున్సిపల్ ఆస్తులు కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని. మున్సిపల్ స్టలాలపై శ్వేత పత్రం విడుదల చే చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

1) పట్టణంలో ప్రతాప్ టాకీస్ వద్ద కోట్లాది రూపాయలు విలువచేసే మున్సిపల్ ఆస్తులు శివశంకర్ యాదవ్ అనే టిడిపి నాయకుడు తప్పుడు సర్వే నెంబర్లతో తన తల్లి పేరు మీద రిజిస్టర్ చేయించుకుని అక్రమంగా షాపులు నిర్మించి బాడుగలకు ఇవ్వడం జరిగింది.

2) సంజీవ్ నగర్ లో రామకృష్ణ విద్యాలయాల వెనుక రైతు బజార్ వద్ద ఉన్న స్కూలు పిల్లలు ఆడుకునేందుకు ఉన్న పార్క్ స్థలము ఆక్రములకు గురైంది.

3) రామకృష్ణ పీజీ కాలేజీ వద్ద మున్సిపల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసుకున్నారు.ఆ భూమి వివాదంలో ఉన్నది.

4) మూలసాగరం రైల్వే వద్ద ఆర్ అండ్ బి గెస్ట్ వద్ద ఉన్న పార్కు కూడా కబ్జా గురైనది.

5) పట్టణంలోని సుంకులమ్మపేటలో శివ అనే బంగారు వ్యాపారి పాలకొమ్ము చెట్టును ఆక్రమించుకొనిఅక్రమ కట్టడాలు నిర్మించుకున్నాడు.

6) స్టేట్ బ్యాంక్ కాలనీలో సర్వే నెంబరు మున్సిపల్ భూమి ఆక్రమణ గురి అయింది.

7) ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న పశువుల ఆసుపత్రి గత అధికారంలో ఉన్న నాయకులు 99 సంవత్సరాలు లీజ్ కు తీసుకోవాలని ప్రయత్నాలు జరిగితే వాటిని అడ్డుకోవడం జరిగింది.

8) నంద్యాలలో ఉన్న గోశాల మున్సిపల్ స్థలము ప్రస్తుతము ప్రముఖ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి పేరు మీద రిజిస్టర్ చేయబడినది.

9) ఆత్మకూరు బస్టాండ్ లో ఉన్న ఎన్టీఆర్ షాదిఖాన పక్కన మున్సిపల్ స్థలాము ఆక్రమణకు గురైనది.

10) మున్సిపల్ ఆస్తులను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి. మున్సిపల్ ఆస్తులపై శ్వేత పత్రంవిడుదల చేయాలి.

# నంద్యాల ఐఎంఏ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ మధుసూదన్ రావు ప్రమాణ స్వీకారం

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 28:
మధుమణి సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన నంద్యాల ఐఎంఏ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ మధుసూదన రావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు తో ప్రమాణ స్వీకారం చేయించారు.డాక్టర్ రవి కృష్ణ దేశంలో, రాష్ట్రంలో వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించి ఎంపీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీగా ఎన్నిక కావడం వైద్యులందరికీ గర్వకారణం అన్నారు. డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి వైద్యురాలిగా, ఎంపీగా సహకారం అందజేస్తానని అన్నారు. దేశవ్యాప్తంగా వైద్యులపై పెరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న




వైద్యుల రక్షణ చట్టాన్ని బలోపేతం చేయడానికి, కేంద్రస్థాయిలో వైద్యుల రక్షణ చట్టం తీసుకురావడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వివిధ సమస్యలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. నంద్యాల వైద్యులు సేవాభావం కలిగి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశంసించారు. డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన రానున్న సంవత్సరంలో నంద్యాల జిల్లాలో వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని కోరారు. గత సంవత్సరం డాక్టర్ వసుధ అధ్యక్షతన నంద్యాల ఐఎంఏ అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం హర్షనీయమని అభినందించారు. గత సంవత్సరం అధ్యక్షురాలుగా ఉన్న డాక్టర్ వసుధ రాణి గత సంవత్సర కాలంగా చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నంద్యాల వైద్యులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎంపీ చేతుల మీదుగా డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ మధుసూదన రావు లను వైద్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, మహిళా వైద్య విభాగం నాయకులు నాగమణి, నర్మదా, కల్పన, అరుణకుమారి నంద్యాల వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో మెడికల్ క్యాంప్ మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు.!

**-సిబ్బందికి అనారోగ్య సమస్యలు తొలగిపోయి మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా మెడికల్ క్యాంప్.**

**-రక్తదానం చేయడమంటే పునర్జన్మ కల్పించడమేనని స్వచ్ఛందంగా రక్తదానం చేసిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**







ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ అక్టోబర్ 28 :
పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆద్వర్యంలో నేడు మెడికల్ క్యాంప్ మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ప్రతీ సంవత్సరం పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో అక్టోబర్ 21 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరుపుకుంటున్నామన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లా పోలీసుల కుటుంబ సభ్యులు సంక్షేమం కోసం మరియు పోలీసు సిబ్బందికి అనారోగ్య సమస్యల నుండి తొలగిపోయి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి నంద్యాల శాంతిరాం హాస్పిటల్ వైద్య బృందం డా .అరుణ,డా .ఉదయ మోహన్ డా .సుధాకర్ రెడ్డి ,డా .గౌతమి,డా .దాక్షాయణి వారి సహకారంతో వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు.

బిపి, షుగర్,
హృదయ సంబంధిత సమస్యలకు, కంటి సంబంధిత సమస్యలకు, ఎముకల సంబంధిత సమస్యలకు, స్త్రీలలో వచ్చే గైనిక్ సమస్యలకు, సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు154 మంది పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది.అంతేకాక రెడ్ క్రాస్ సొసైటీ వారి బృందం దస్తగిరి, ఉస్మాన్ బాష,మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ,టెక్నీషియన్ మల్లికార్జున,దామోదర్, ఇర్ఫాన్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ లలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.రక్తదానం చేయడం అంటే ఒక వ్యక్తికి పునర్జన్మ కల్పించడమేనని ఉదాహరణకు ఎవరైనా ఒక వ్యక్తికి రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కువగా రక్తం పోయి వ్యక్తి చనిపోయే ప్రమాదం ఉందని అటువంటి వారికి రక్తదానం చేయడం అనేది వ్యక్తికి పునర్జన్మ కల్పించడమేనని తెలియజేసిన జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ముందుగా రక్తదానం చేసి అందరికీ మాదిరిగా నిలవడం జరిగింది. అనంతరం ప్రజలు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది నుండి విశేష స్పందన లభించడంతోపాటు నేడు జిల్లా వ్యాప్తంగా సుమారు 167 మంది స్వచ్ఛందంగా పాల్గొని రెడ్ క్రాస్ సొసైటీ,గవర్నమెంట్ హాస్పిటల్ మొదలగు వారికి రక్త దానం చేయడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమాలకి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ ఏన్ .యుగంధర్ బాబు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, ఆర్మ్డు రిజర్వ్ పోలీస్ అధికారులు, రెడ్ క్రాస్ సిబ్బంది మరియు శాంతిరం హాస్పిటల్ వారి వైద్య బృందం పాల్గొన్నారు.




# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 28:
నంద్యాల పట్టణంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త నిరసన పిలుపులో భాగంగా నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, భాస్కరాచారి , యూనియన్ నాయకులు ఆదాము, రామకృష్ణ ,రామాంజనేయులు వీరితోపాటు 100 మంది పైగా కార్మికులు పాల్గొనడం జరిగింది.

# సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28:
నంద్యాల జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కి వినతి పత్రం అందజేసిన విద్యార్థి జేఏసీ నాయకులు ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ నాయకులు వేణు మాధవరెడ్డి, జిల్లా నాయకులు రాంబాబుమాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మెసే చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలని ఖాళీగా ఉన్న కమాటి, కుక్ ,వాచ్మెన్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని విద్యార్థులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయాలనీ సకాలంలో రీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంక్షేమ వార్డెన్లు హాస్టలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని మరియు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులు ను ఆదుకోవాలని జిల్లా అధికారి ని వారు కోరారు

# 30 రోజుల జైలు శిక్ష.




ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్28: మహానంది మండలం ఎం సి ఫారం కు చెందిన ఈ శ్యామ్ అనే వ్యక్తి కి 30 రోజుల జైలు శిక్ష విధించినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు. మద్యం సేవించి అక్కడికి వచ్చి పోయే మహిళలను, ఎం సి ఫారం లో ఉన్న కాలేజీ లోనికి వెళ్లి విద్యార్థులను కూడా ఇబ్బంది పెట్టడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉండడంతో కేసు నమోదు చేశామన్నారు. కోర్ట్ లో హాజరు పరచగా నిందితునికి రెండవ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 30 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. నిందితుని నంద్యాల సబ్ జైలుకు తరలించామన్నారు.

# ముచ్చుమర్రిబాలిక కేసును గురించి జిల్లాఎస్పీని కలిసిన బాలిక తల్లిదండ్రులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 28: ముచ్చుమర్రి గ్యాంగ్ రేపు కేసులో ముద్దాయిలకు బెయిల్ రావటంతో నంద్యాల జిల్లా ఎస్పీ ని కలిసిన గ్యాంగ్ రేప్ కాబడి ,ఆచూకి లభించని మైనర్ బాలిక 8 సంవత్సరాల వాసంతి తల్లిదండ్రులు మరియు ఎంవీఆర్పీఎస్ నేతలుఎస్పీ ని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన తల్లిదండ్రులు తీవ్ర భావోద్రేకానికి గురయ్యారు.మైనర్ బాలిక 8 ఏళ్ల వాసంతి గ్యాంగ్ రేప్ కాబడి,110 రోజులు దాటినా పాప ఆచూకి కానీ, శరీర అవయవాలు కానీ అధికారులు,ప్రభుత్వం కనుక్కోలేకపోయారు, కానీఅమ్మాయిని ముగ్గురు మైనర్ మానవ క్రూరమృగాలు అత్యంత పాచవికంగా అనుభవించి,చంపి ఆచూకి కనపడకుండా చేస్తే వారికి మాత్రం బెయిల్ ఇచ్చారని ,బెయిల్ వచ్చిన తరువాత ఈ మృగాలు సమీప గ్రామాల్లో తిరుగుతున్నారని, ఇలా తిరిగి ఏదన్నా అఘాయిత్యం చేస్తే దీనికి ప్రభుత్వం అధికారులు భాద్యత వహించాల్సి వస్తుందని,ఇది అన్యాయమని,ఇట్లాంటి మృగాలు మళ్ళీ జనారణ్యంలో తిరిగి నా బిడ్డలాంటి అమాయక బిడ్డలెంత మందిని పొట్టన పెట్టుకుంటారోనని ,ఇక నా బిడ్డ లాంటి బిడ్డలు బలికాకూడదు అంటే ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి తక్షణం శిక్ష పడేలా చెయ్యలేక పోతే మేము బ్రతికి వేస్ట్ అని కళ్లనీరు పెట్టుకున్నారు. అనంతరం ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయపులికొండన్న మాట్లాడుతూ దేశంలోనే ముచ్చుమర్రి ఘటన ఓ సంచలనం అయ్యిందని,ముగ్గురు మైనర్ దుండగులు 8 సంవత్సరాల మైనర్ అమ్మాయివాసంతిని గ్యాంగ్ రేప్ చేసి ,చంపి శవం కనపడకుండా చేస్తే ఇప్పుడు బెయిల్ కూడా వచ్చిందని ఇటువంటి మానవ మృగాలను గ్రామాలలో తిరుగణిస్తే బాలికలకు రక్షణ కరువయ్యే అవకాశం ఉందని ,ఈ మృగాల బారిన పడి చావక ముందే వీరికి తక్షణమే శిక్ష అమలు అయ్యేలా చూడాలని త్వరలో హెూమ్ మంత్రి ని,ముఖ్యమంత్రిని కూడా కలువనున్నామని కొండన్న గారన్నారు వీరితోపాటు ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన్ గోపాల్,నియోజకవర్గనేతలు కుమార్, కాంద్రపల్లి వెంకటేశ్వర్లు,బొగ్గులైన్ నాయకులు రవి,శేఖర్,ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 28:**
నంద్యాల పట్టణ లో భాగంగా రోడ్లను అనుసంధానం చేస్తూ రోడ్లను వేసి అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాలలోనే వివిధ ప్రాంతాలలో ఉన్న రోడ్లను పరిశీలించడం జరిగింది. అనంతరం అక్కడ ఉన్న ప్రజలను అడిగి రోడ్ల సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే రోడ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి ఫరూక్ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , షబ్బీర్ , బుజ్జి (రాజేష్) మరియు అధికారులు పాల్గొన్నారు.